వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 108 మంగళవారం | 24 అక్టోబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5




## 5.4 కిలోల బంగారం పట్టివేత

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న నగదు, బంగారు, వెండి ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకుంటున్నారు. తాజాగా జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కొమ్మల టోల్‌ప్లాజా వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఓ కారులో తరలిస్తున్న 5.4 కిలోల బంగారాన్ని పోలీసులు సీజ్ చేశారు. పట్టుబడ్డ బంగారం విలువ రూ. 3.09 కోట్లు ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు. సరైన పత్రాలు చూపించనందునే బంగారాన్ని సీజ్ చేశామని పోలీసులు తెలిపారు.

– వరంగల్ వాయిస్, జనగామ

# అన్వేష్‌కు సహకరించిన ఆ ఏడుగురు ఎక్కడ ?



**రూ.2.32కోట్ల కుంభకోణంపై ఎందుకు నిర్లక్ష్యం**

**కమిషనర్ సంతకాన్ని ఫోర్జరీ చేసినా తూతూ మంత్రంగా విచారణ**

**జీడబ్ల్యూఎంసీ పాలకవర్గంపై వెల్లువెత్తుతున్న అనుమానాలు**

**సైడ్ ట్రాక్ చేస్తున్నారంటూ విమర్శలు**

వివరాలు 2లో..

గ్రేటర్ వరంగల్ గణాంక విభాగంలో రూ.2.32కోట్ల కుంభకోణానికి కారణమైన సీనియర్ అసిస్టెంటు బండా అన్వేష్ కు సహకరించిన వారిని తప్పించేందుకు కుట్ర జరుగుతుందా? ఒక్కడినే బాధ్యుడిని చేసి మిగిలిన వారిని సైడ్ ట్రాక్ చేసేందుకు యత్నిస్తున్నారా? అందులో భాగంగానే కేసును విచారణ పేరుతో సా..గదీస్తున్నారా? అన్న ప్రశ్నలకు అవుననే సమాధానం వస్తోంది. ఈ కేసులో పలువురి హస్తం ఉన్నప్పటికీ ఎందుకు మిగిలిన వారిని అరెస్టు చేయలేదు? వారిని అదుపులోకి తీసుకునేందుకే వెనుకాడడం వెనుక ఉన్న పెద్దలెవరు? మూడేళ్లుగా ప్రజా ధనాన్ని పర్సంటేజీల వారీగా పంచుకున్నా జీడబ్ల్యూఎంసీ ఉన్నతాధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడానికి కారణమేంటి? ఇవన్నీ సమాధానంలేని ప్రశ్నలుగానే మిగిలాయి. 15 రోజుల్లో కేవలం ఇద్దరిని మాత్రమే అరెస్టు చేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పూర్తి స్థాయి విచారణ జరిగితే బల్దియాలో జరుగుతున్న అక్రమాలు బయటపడతాయన్న నెపంతోనే కేసును నీరుగార్చేందుకు కుట్ర జరుగుతోందన్న ప్రచారం సాగుతోంది.

- వరంగల్ వాయిస్, వరంగల్



BJP

8లో

## ప్రదీప్ రావుకు కాంగ్రెస్ గాలం?

**కొనసాగుతున్న చర్చలు**

**ఇప్పటికే టికెట్ కేటాయించిన బీజేపీ**

## భద్రకాళిని దర్శించుకున్న రావు పద్మ

విజయ దశమి సందర్భంగా ఓరుగల్లు ప్రజల ఇలవేల్పు శ్రీ భద్రకాళీ అమ్మవారిని బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రావు పద్మ – అమరేందర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తన వాహన శ్రేణి, ఎన్నికల ప్రచార రథాలకు ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నేతలు కొలను సంతోష్ రెడ్డి, దేశిని సదానందం గౌడ్, కందగట్ల సత్యనారయణ, సిద్దం నరేష్, తోపుచర్ల అర్చన మధు సూధన్ రావు, ఓంప్రకాష్, కస్తూరి నవీన్, ఆకాష్, సాగర్, తదితరులు పాల్గొన్నారు. – వరంగల్ వాయిస్, కల్చరల్






8లో

## అర్ధరాత్రి చెక్ పోస్ట్ తనిఖీ

**సిబ్బందికి దిశానిర్దేశం చేసిన సీపీ**

# అన్వేష్‌కు సహకరించిన.. ఆ ఏడుగురు ఎక్కడ?




**రూ.2.32కోట్ల కుంబంకోణంపై ఎందుకు నిర్లక్ష్యం**

**కమిషనర్ సంతకాన్ని పోర్జరీ చేసినా తూతూ మంత్రంగా విచారణ**

**జీడబ్ల్యూఎంసీ పాలకవర్గంపై వెల్లువెత్తుతున్న అనుమానాలు**

**సైడ్ ట్రాక్ చేస్తున్నారంటూ విమర్శలు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** గ్రేటర్ వరంగల్ గణాంక విభాగంలో రూ.2,31,91,076 ప్రజాధనం దారి మళ్లింపు కుంభకోణంలో సస్పెండైన సీనియర్ అసిస్టెంటు బండా అన్వేష్ కు సహకరించిన ఆ ఏడుగురు ఎక్కడ అన్న ప్రశ్న సర్వత్రా వినిపిస్తోంది. అయితే 2021 మే, జూన్ నెలల్లో 24 దస్త్రాలను తనవెంట తీసుకెళ్లడలో బల్దియా అధికారులు, డబ్బులు డ్రా చేసే విషయంలో బ్యాంకు సిబ్బందికూడా అన్వేష్ కు పూర్తి సహాయ సహకారాలు అందించినట్లు ప్రాథమికంగా తేలినప్పటికీ విచారణాధికారులు మీనమేషాలు లెక్కపెట్టడం వెనుక పెద్దల హస్తం ఉన్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కేసులో అన్వేష్ తోపాటు 2021లో జూనియర్ అసిస్టెంట్ గా ఉన్న ఎలగందుల ఉమాంకాంత్ ను మాత్రమే అరెస్టు చేసి చేతులు దులుపుకోవడం విమర్శలకు కారణమవుతోంది.

## చేతులు కాలాక..

చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లుగా ఉంది గ్రేటర్ అధికారుల పనితీరు. అప్పటి బల్దియా కమిషనర్ పమేల సత్పతి వద్ద సీసీగా పని చేసిన సీనియర్ అసిస్టెంట్ బండా అన్వేశ్ టౌన్ ప్లానింగ్ జీ-2 సెక్షన్ క్లర్క్ పేరుతో 24 అత్యవసర బిల్లుల చెల్లింపుల పేరుతో బోగస్ పత్రాలను సృ ష్టించి వీటికి కమిషనర్ పాస్ ఆర్డర్ వేయ కుండానే అకౌంటింగ్ విభాగం ద్వారా ప్రీ-అడిట్ విభాగానికి దశల వారీగా వెళ్లడం..అక్కడ ఎలాంటి వెరిఫికేషన్ లేకుండానే రూ.2.32 కోట్లకు ఆమోదం లభించడం చకచకా సాగిపోయాయి. దీనిని గుర్తించిన పమేల సత్పతి తన సంతకాన్ని ఫోర్జరీ చేసి బిల్లులు పాస్ చేసుకున్నారంటూ మట్టెవాడ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం బయటపడింది. దీంతో బల్దియా సీనియర్ అసిస్టెంట్ బండా అన్వేశ్ అరెస్టు చేసి ఖమ్మం జైలుకు తరలించారు. అందులో భాగంగా బల్దియా ప్రధాన కార్యాలయంలోని అకౌంట్స్ విభాగం నుంచి ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన రిజిష్టర్లు, చెక్ బుక్ లు తదితర పత్రాలలను మట్టెవాడ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గతంలో బల్దియాలో బదిలీయాలో అకౌంటెంట్ గా విధులు నిర్వర్తించిన ఎలగందుల ఉమాకాంత్, ప్రీ అడిట్ విభాగంలో నాలుగవ తరగతి ఉద్యోగిని మట్టెవాడ పోలీస్ స్టేషన్ కు పిలిపించి విచారణ జరిపారు.

## కేసు సైడ్ ట్రాక్..

గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ లో రూ.2.32కోట్ల కుంబకోణం జరిగి ప్రజా ధనం దుర్వినియోగమైనా దీనిని అతి చిన్న కేసుగా భావిస్తూ విచారణ పేరుతో సైడ్ ట్రాక్ పట్టించేందుకు ఉన్నతాధికారులు, పాలకవర్గం కృషి చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రూ.2.32కోట్లను పర్సంటేజీల వారీగా పంచుకున్నందుకే కేసు విచారణలో పురాగతి కనిపించడం లేదన్న విమర్శలున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో ఒక బిల్లు పాస్ కావాలంటూ నలుగురైదుగురు సంతకం చేయాల్సి ఉంటుంది. చివరకు అకౌంట్స్ ఆఫీసర్, కమిషనర్ బిల్లుపై సంతకం చేస్తేనే అది పాస్ అవుతుంది. ఈ తతంగం వెనుక ఐదారుగురు ఉద్యోగుల శ్రమ ఉంటుంది. అలాంటిది ఈ కేసులో ఒక్కడినే బాధ్యుడిని చేయడం వెనుక పెద్దల హస్తం ఉందన్న ప్రచారం సాగుతోంది. అన్వేష్ కు సహకరించిన ఏడుగురిని తప్పించేందుకు తెర వెనుక పెద్దలు చక్రం తిప్పుతున్నట్లు సమాచారం.

## విచారణలో ఆలస్యం..

ఒక ఐఏఎస్ కమిషనర్ సంతకాన్ని పోర్జరీ చేసి కోట్లు దండుకున్నా తూతూ మంత్రంగా విచారణ జరుపడం వెనుక అదృష్య శక్తి ఉన్నట్లు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. విచారణ జరిగితే కార్పొరేషన్‌లో జరుగుతున్న అవినీతి అక్రమాలు ఎక్కడ బయట పడతాయో అన్న భయంతోనే పోలీసులకు బల్దియా అధికారులు సహకరించడం లేదన్న ఆరోపణలున్నాయి. బల్దియాలో ఇది కొత్తేమి కాదని, ఇలాంటి సంఘటనలు గతంలో కూడా జరిగినప్పటికీ ఐక్యమత్యం చాటుకున్న అధికారులు విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్త పడ్డారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రూ.2.32కోట్ల ప్రజా ధనం దుర్వినియోగంపై వేగవంతంగా విచారణ జరిపించి, ఇందుకు బాధ్యులందరినీ కటకటాలకు పంపాలని జనం కోరుకుంటున్నారు. ఇది జరుగుతుంతో లేక ఎప్పటిలాగే కేసును మధ్యంతరంగానే మూసివేస్తారో వేచి చూడాల్సిందే.

# చెడుపై విజయం

**ప్రతి ఏటా నిర్వహించడం గర్వకారణం**

**ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

**ఘనంగా దసరా ఉత్సవాలు**

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** దసరా పండుగ సందర్భంగా ప్రతీ ఏటా ఉర్సు గుట్ట రంగలీల మైదానంలో నిర్వహిస్తున్న రావణ వధ ఘట్టం ఓరుగల్లుకే గర్వకారణమని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు అందకపోయినా ఎన్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో నరేందర్ నిధులు సమకూర్చి ఉత్సవాలు నిర్వహించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమైంది. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు బండా ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరు కాగా ఎమ్మెల్యే నన్నపునేని అధ్యక్షతన రావన వధ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. అబ్బురపరిచే బానసంచతో విన్యాసాలతో తారాజువ్వలు ఆకాశంలో విల్లు విరిసాయి. రావణ వధ చూసేందుకు పెద్ద ఎత్తున జనం తరలి వచ్చారు. చిన్న పెద్ద తేడా లేకుండా కేరింతలు ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. చెడుపై విజయాన్ని సాధిస్తూ అందరూ జమ్మి ఆకును పంచుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు. దసరా ఉత్సవాల్లో ప్రజాప్రతినిధులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కరీమాబాద్ దసరా ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన ఉత్సవాన్ని తిలకించడానికి వచ్చిన ప్రజలు ఉత్సవ కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నాగపురి సంజయ్ బాబు, ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్, కోశాధికారి మండ వెంకన్న గౌడ్, ఉప కోశాధికారి వెలిదె శివమూర్తి, ఉత్సవ కన్వీనర్ వొడ్నాల నరేందర్, ట్రస్ చైర్మన్ వంగరి కోటేశ్వర్, ఉపాధ్యక్షులు గోనె రాంప్రసాద్, నాగపురి రంజిత్ గౌడ్, వొగిలిశెట్టి అనిల్ కుమార్, పోగాకు సందీప్, దామరకొండ వెంకటేశ్వర్లు, బొల్లం రాజు, బొల్లం మధు, కార్పొరేటర్లు మరిపెల్ల రవి, పల్లం పద్మ-రవి, ముష్కమల్ల అరుణ తదితరులు పాల్గొన్నారు.



## చింతల్ లో ఘనంగా రావణ వధ

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని 36వ డివిజన్ చింతల్ లో దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రావణ వధ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గారే శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గౌరవ అధ్యక్షులు మసూద్, ముఖ్య సలహాదారులు ఆడెపు వెంకటేష్, షరీఫ్ ఒద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆడెపు వెంకటేష్ మాట్లాడుతూ చింతల్ దసరా కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ రావణ వధ కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలకు, కమిటీ సభ్యులకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమిగా జరుపుకుంటామన్నారు. ఎప్పటికైనా అధర్మంపై ధర్మం గెలిచి తీరుతుందని నిరూపించిన ఆ శ్రీరామచంద్రుల బాటలో ప్రతి ఒక్కరూ నడిచి విజయాలను అందుకోవాలని కోరారు. అలాగే ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన పోలీస్ సిబ్బందికి, గ్రేటర్ వరంగల్ మునిసిపల్ సిబ్బందికి, విద్యుత్ అధికారులకి ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు.



## హనుమాన్ వ్యాయామశాల ఆధ్వర్యంలో రావణ దహనం



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** మండలంలోని ముల్కనూర్ గ్రామంలో దసరా పండుగ పురస్కరించుకొని రావణ దహనం హనుమాన్ వ్యాయామశాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ కొమురయ్య, ఉపసర్పంచ్ సుద్దాల రఘు, ముల్కనూర్ ఎస్సై సాయిబాబు హాజరయ్యారు. మొదట జమ్మి పూజ చేసి తర్వాత రావణ దహనం చేయడంతో జైశ్రీరామ్ నినాదంతో ప్రాంగణం అంతా మారుమ్రోగింది. ఈ కార్యక్రమం నిర్వహించిన హనుమాన్ వ్యాయామశాల వారిని సర్పంచ్, ఎస్ఐ, గ్రామ పెద్దలు అభినందించారు. రావణ దహనం కార్యక్రమంలో హనుమాన్ వ్యాయామశాల నిర్వాహకులు గుడికందుల రాజయ్య, గొల్లపల్లి వెంకటేశ్వర్లు, మాచర్ల కుమారస్వామి, త్రిజ్ఞానేష్ రాహుల్, శివమణి, అభినయ్, సాకేత్, శివ, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రామన్నపేటలోని డాక్టర్ ఎ.రాజేంద్ర ప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పోతన నగర్ ప్రాంగణం, రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం, రాధా కృష్ణ గార్డెన్స్ ప్రాంగణంలో కొలువుతీరిన బతుకమ్మలను పరిశీలించి ఉత్తమంగా అలంకరించిన బతుకమ్మలకు, ఆడిపాడిన ఆడపడుచులను ఎంపిక చేసి బహుమతులు ప్రదానం చేశారు. ప్రథమ బహుమతి తోనుపునూరి శారద, ద్వితీయ బహుమతి శ్రావణి, ప్రోత్సాహక బహుమతులు మౌనిక, బిందు, శోభలకు ట్రస్టీ డాక్టర్ రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్టీ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలు సంతోషకరమైన వాతావరణంలో బతుకమ్మను వివిధ రకాల పూలతో అలంకరించి పాటలతో ఆటలతో బతుకమ్మను సాగనంపుతూ సంతోషంగా పండుగ జరుపుకుంటారు. ఇటువంటి పెద్ద పండుగ భారత దేశంలోనే కాకుండా ప్రపంచంలో అతిపెద్ద పండుగగా మారబోతుందని, భావితరాలకు బతుకమ్మ విశిష్టత గురించి తెలియజేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఆర్గనైజర్ శ్రావణి, కో ఆర్డినేటర్ మోహన్ వారణాసి, సభ్యులు శైలజ, జ్యోత్స్న, రాజేష్, రాము, వరంగల్ ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**వరంగల్ వాయిస్, చిల్పూరు :** శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానం చిల్పూరు గుట్టలో శ్రవణ నక్షత్రం సందర్భంగా శ్రీ స్వామివారి కళ్యాణం, హోమం, సువర్ణ పుష్పాలతో పాద పద్మారాధన సేవలు అత్యంత వైభవంగా, భక్తులకు కన్నుల విందుగా అర్చకులు నిర్వహించారు. ఆలయ ఈవో బి.లక్ష్మీ ప్రసన్న, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, ఆలయ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ కు చెందిన శ్రీ లాలం కార్తీక చక్రవర్తి అన్నదానం చేశారు.


# హిందూ ధర్మానికి అవమానం

## జమ్మికి బదులు వేరే చెట్టుకు పూజలు



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల ఎమ్మెల్యే సాక్షిగా హిందు ధర్మానికి అవమానం జరిగింది. సనాతన కాలం నుంచి విజయదశమికి జమ్మి చెట్టుకు పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుంది. పరకాల కుంకుమేశ్వర ఆలయంలో జమ్మికి బదులు వేరే చెట్టుకు పూజలు చేయడం సనాతన ధర్మాన్ని భ్రష్టు పట్టిస్తున్నారంటూ ఆలయ కమిటీపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కూడా గమనించకుండా పూజలు చేయడం పలువురి విమర్శలకు తావిస్తోంది. ఎమ్మెల్యే సాక్షిగా హిందూ ధర్మానికి అవమానం జరిగిందంటూ కమిటీపై పరకాల బీజేపీ నాయకుడు, పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సాక్షిగా భ్రష్టు పట్టించిన వైనం కుంకుమేశ్వర ఆలయ కమిటీ, మున్సిపల్ పాలకవర్గం, జమ్మి చెట్టు పూజలో ప్రత్యేక అతిథులుగా కూర్చున్న పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కూడా చెట్టును గమనించకుండా పూజలు చేయడం విడ్డూరమన్నారు. సంస్కృతి సాంప్రదాయాలకు పుట్టినిల్లుగా దేశ విదేశాల్లో మన సంస్కృతిని గౌరవిస్తుంటే తెలంగాణలో మాత్రం మన సంస్కృతిని అగౌరవపరిచే విధి విధానాలు కనబడుతున్నాయని అన్నారు. పరకాల కుంకుమేశ్వరాలయంలో జమ్మి చెట్టుకు బదులు వేరే చెట్టుకు పూజలు చేయడం పరకాల ప్రజలు బాధపడుతున్నారని దానికి కారణమైన ఆలయ కమిటీ, మున్సిపాలిటీ పాలకవర్గం వెంటనే రాజీనామా చేసి పరకాల ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి కుక్కల విజయ్ కుమార్ ముదిరాజ్, పట్టణ ఉపాధ్యక్షుడు పాలకుర్తి తిరుపతి, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఖాసీం, సీనియర్ నాయకులు పిట్ట వీరస్వామి, కొడపాక సాయి, కానుగుల గోపీనాథ్, కక్కు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, దేవరుప్పుల :** మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామంలో కొంగరి వజ్రమ్మ అనారోగ్యంతో మృతి చెందగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారంగా జిల్లా నాయకులు పల్లా సుందర్ రాం రెడ్డి ఆమె భౌతికాయానికి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులిగిల్ల సుధాకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బాసిపెల్లి యాకయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి కోటయ్య, మండల నాయకులు కాంటూరి సత్యనారాయణ, గ్రామ ఇంచార్జి ఎండీ కాసీం, వార్డు మెంబర్ యాకయ్య, గ్రామ పార్టీ యూత్ అధ్యక్షుడు ప్రవీణ్, సోషల్ మీడియా నాయకులు గద్దం రాజ్ కుమార్, కాంటూరి రతన్, గ్రామ పార్టీ ముఖ్య నాయకులు పులిగిల్ల శ్రీనివాస్, నాగారపు అశోక్, దండు కొమురయ్య, గ్రామ యువజన నాయకులు భాస్కర్, నవీన్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవును వారిద్దరూ కలిశారు



**వరంగల్ వాయిస్, మరిపెడ :** అవును వారిద్దరూ కలిశారు. వారి మధ్య కొంత కాలంగా ఉన్న మనస్పర్థలు తొలగిపోయాయి. మళ్లీ బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కు రావడంతో మంగళవారం బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డిని మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యే రెడ్యానాయక్ కలిశారు. వారిద్దరూ ప్రక్క ప్రక్కన కూర్చొని ముచ్చటించుకున్నారు. వారి వెంట మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, కుడితి మహేందర్ రెడ్డి, సర్పంచ్ నూకల అభినవ్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి తదితరులు ఉన్నారు

# దుర్గమ్మ చల్లని చూపులతో గ్రామం సుభిక్షం



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** విజయదశమి-దసరా ఉత్సవం మహాదేవపూర్ గ్రామంలో సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలతో కలిసి కూరగాయల మార్కెట్ ప్రాంగణంలో దుర్గాదేవి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి, మంగళ వాయిద్యాలు, భాజా భజంత్రీలు, పంబాలోళ్ల లెల్లారే లెల్లాయి డుబ్బు శబ్దాల నడుమ ఊరేగింపుగా బయలుదేరి శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో జమ్మి పూజలు చేశారు. గడి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు, బొడ్రాయి, గడి మైసమ్మ వద్ద మొక్కులు చెల్లించి ఉత్సవ జెండా ఎగురవేశారు. గ్రామ ప్రజల ఇలవేల్పు మందరగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి గ్రామ పొలిమేరలో ఆలయ పూజారి తిరునగిరి నవీన్ చార్యులు నిర్వహించిన శమీ పూజలో సర్పంచ్ శ్రీపతిబాపు పాల్గొన్నారు. అనంతరం జమ్మి ఆకులు బంగారంలా ఒకరికి ఒకరు ఇచ్చుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్వామి వారు గడి మైసమ్మ ప్రాంగణంలోకి రాగానే విజయోత్సవానికి సంకేతంగా బాణా సంచా కాల్చి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. చేపట్టిన కార్యాల్లో విజయాలు చేకూర్చే శక్తిని ప్రసాదించాలని, మీ చల్లని చూపులతో గ్రామం సుభిక్షంగా ఉండేలా చూడాలని శ్రీ దేవి దుర్గమ్మను సర్పంచ్ శ్రీపతిబాపు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు, యువత, మహిళలు, చిన్నారులు, దసరా ఉత్సవ ఘట్టంను కనులారా తిలకించారు.

# బీఆర్ఎస్ పార్టీని తరిమికొడదాం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాంగ్రెస్ పార్టీకి వస్తున్నా ఆదరణ చూసి, సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాజీపేట 47వ డివిజన్ కాజిపేట బాపూజీ నగర్ పాపడాల గల్లి నుంచి బీఆర్ఎస్ పార్టీకి చెందిన కు చెందిన సుమారు 300మంది బింగి శివ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీకి రోజులు దగ్గరపడ్డాయని, వారి కళ్లబొల్లి





మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. కాంగ్రెస్ లో చేరిన వారిలో పాపడాల రాజయ్య, నీలం భానుచందర్, దువ్వ సావ్య, వరలక్ష్మి, నగేష్ నద్దునూరి, బొబ్బిలి సాయి రాం, ఎండీ ఖాజా, రాజేందర్, భాస్కర్, కొండేపాక రాజేష్ దాదాపు 300మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ అజగర్, టి.మధు, ఇప్ప శ్రీకాంత్, కె.సమ్మయ్య, బొబ్బిలి నాగరాజు, ఎం.బాలకృష్ణ, రంగు సుధీర్, జె.నికుంజన్, డివిజన్ అధ్యక్షుడు పోగుల సంతోష్, రాంకీ గౌడ్, బి.పూర్ణ చందర్, జక్కుల నవీన్ యాదవ్, కడియం కార్తీక్, బి.సాయినాథ్, టి.శంకర్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్ల పరిశీలన



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఈనెల 27న బీఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొననున్న వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభా స్థలాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పరిశీలించారు. గ్రేటర్ వరంగల్ 44వ డివిజన్ పరిధిలోని భట్టుపల్లిలోని ఎస్సార్ కళాశాల పక్కన ఉన్న మైదానంలో 27న మధ్యాహ్నం 2గంటలకు నిర్వహించనున్న వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆయుధ పూజ



**వరంగల్ వాయిస్, హసన్‌పర్తి:** గ్రేటర్ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హసన్ పర్తి పోలీస్ స్టేషన్ లో ఆయుధ పూజ కార్యక్రమం నిర్వహించారు. విజయదశమి సందర్భంగా సబ్ ఇన్ స్పెక్టర్ తుమ్మ గోపి ఆధ్వర్యంలో హసన్ పర్తి పోలీస్ స్టేషన్ లో వివిధ రకాల ఆయుధాలు, వాహనాలకు పురోహితులు రమేష్ శర్మ ఘనంగా పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ఎస్సై అశోక్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ విద్యాసాగర్, క్రైమ్ కానిస్టేబుల్ క్రాంతి కుమార్, వివేక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మా మద్దతు దాస్యం వినయ్ భాస్కర్‌కే



**వరంగల్ వాయిస్, న్యూ శాయంపేట :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ కు న్యూ శాయంపేట టెంపుల్ ట్రీ విల్లాస్ వాసులు, రెడ్డి సంఘం నాయకులు రానున్న అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపిస్తామని మూకుమ్మడిగా వాగ్దానం చేసి హామీ ఇవ్వడం జరిగింది. తదనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తమ సంపూర్ణ మద్దతు ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న ఎన్నికల్లో తమవంతుగా కృషిచేసి భారీ మెజారిటీకి దోహదపడాలని ఆశిస్తూ ఒక్కొక్కరు తమకు సాధ్యమైనంత వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రచారం చేయాలన్నారు. ఈ 35 రోజులు తనకు అండగా నిలిస్తే రానున్న ఐదు సంవత్సరాలు ఎల్లవేళలా మీకు మీకోసం కష్టపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ట్రీ విల్లాస్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి, సెక్రెటరీ మంత శ్రీనివాస్, కమిటీ మెంబెర్స్ ఏం.సహోదరు రెడ్డి, కరుణాకర్ రెడ్డి, సంపత్ రెడ్డి, వి.నరేందర్, మధుసూదన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## శాయంపేటలో ఘనంగా దసరా ఉత్సవాలు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల కేంద్రంలోని అతి పురాతనమైన ఆరు శతాబ్దాల చరిత్ర గలిగిన శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలో సోమవారం సాయంత్రం గ్రామంలో దసరా వేడుకలు నిర్వహించారు. అనంతరం శ్రీ మత్స్యగిరి స్వామి ఉత్సవమూర్తులను డప్పు చప్పుల మధ్య గ్రామ పురవీధుల గుండా ఊరేగిస్తూ హరిజన వాడలోని జమ్మి చెట్టు వద్దకు తీసుకొని వెళ్లి జమ్మి చెట్టుకు ప్రదక్షిణాలు చేసి జమ్మి పూజను నిర్వహించారు. పూజ అనంతరం జమ్మి ఆకులను, కంకణాలను అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి భక్తులకు పంచారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ సామల భిక్షపతి, ఉప సర్పంచ్ సుమన్, గ్రామ పెద్దలు జిన్నా ప్రతాప్ సేన రెడ్డి, శంకరాచారి, వెంకటరమణ, పరమేశ్వర్, రమేష్, సదాశివుడు, సత్యం, చంద్రమౌళి, నాగరాజు, గోపి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొండాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నేతలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** బడుగు, బలహీన వర్గాల నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావును ఆయన స్వగృమంలో టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సందెల లాజర్, వరంగల్ తూర్పు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎర్రం కమల్, కాంగ్రెస్ నాయకులు జన్ను అరవింద్, చంద్రమౌళి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అలయ్ బలయ్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని పశ్చిమ నియోజకవర్గంలోని 57వ డివిజన్ గోకుల్ నగర్ లో గడ్డం నరసయ్య అధ్యక్షతన నూతనంగా ఏర్పడిన టీ జంక్షన్ కాలనీ వాసుల అలయ్ బలయ్ వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడిగా గడ్డం నరసయ్య, ఉపాధ్యక్షుడు పరికిరాల లింగయ్య, కోశాధికారి పులిగిళ్ల రమేష్, ప్రధాన కార్యదర్శి అందే గణేష్, సహాయ కార్యదర్శి గరిగే రవికుమార్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు గడ్డం నరసయ్య మాట్లాడుతూ సంఘం ఏర్పాటు తరువాత మొదటి సారిగా అలయ్ బలయ్ వేడుకలు చేసుకోవడం ఎంత సంతోకరమైన విషయమని సంఘం ఐక్యమతం చాటుకోవాలని ఆయన అన్నారు. రాను రాను ఇంకా సంఘం ఎదుగుదలకు కాలనీ వాసులు అంత కలిసిగట్టుగా సమిష్ట కృషితో ముందుకు వెళ్లాలని కాలనీకి సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువెళ్తారని ఆయన అన్నారు.

## ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ గెలుపు ఖాయం




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు డా.మురళి నాయక్ సొంత గ్రామమైన సోమ్లా తండా గ్రామంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షుడు భరత్ చంద్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార రథం పూజ కార్యక్రమం చేపట్టారు. అనంతరం గ్రామస్తులతో మురళి నాయక్ మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రజలందరూ ధైర్యంగా ఉండి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని కోరారు. సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలును ప్రతి గడపకు తెలియచేసి, వారికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తుందని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రకాష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మిట్టకంటి రామ్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ జడ్పీటీసీ భూక్య మంగ్య నాయక్, మహబూబాబాద్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ ఉమా మురళి నాయక్, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఖలీల్, ఎంపీటీసీ రామచందర్, సర్పంచ్ బాలాజీ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకన్న, అశోక్, సారిరామ్, విష్ణు, వార్డు మెంబర్లు, మాజీ సర్పంచ్, వార్డు మెంబర్లు, మండల, గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చండీ హెూమం పూర్ణాహుతి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నర్సంపేట్ రోడ్ లోని శ్రీ కనకదుర్గ మాత దేవాలయంలో నవరాత్రుల్లో నవ చండీ హెూమంలో భాగంగా సోమవారం చివరి రోజు దసరా సందర్భంగా చండీ హెూమం పూర్ణాహుతి లోక కల్యాణం కోసం నిర్వహించారు. నవరాత్రి కాలోషోద్వాసన తదనంతరం సాయంకాలం జమ్మి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మీసాల ప్రకాష్, ప్రధాన కార్యదర్శి సింగిరికొండ వెంకటేశ్వర్లు, కోశాధికారి సర్వర్య సురేష్ కుమార్, ఆలయ కమిటీ ప్రతినిధులు పప్పు వేణు, కొప్పుల శేఖర్, కొంక వెంకటేశ్వరరావు, జంగం ప్రభాకర్, గూడ శారద, దేవసాని కీర్తి, గుండం సురేందర్, సింగతి జ్యోతి బస్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎర్రగట్టు గుట్టలో రావణాసుర వధ



**వరంగల్ వాయిస్, హసన్‌పర్తి:** గ్రేటర్ వరంగల్ ఒకటో డివిజన్‌లోని ఎర్రగట్టుగుట్ట యూత్ ఫౌండర్స్ నంది శ్రీనివాస్, మూల దేవేందర్, మూల నరోత్తం రెడ్డి ఆధ్వర్యంలో దసరా ఉత్సవం సందర్భంగా రావణ సుర వధ కార్యక్రమం నిర్వహించారు. దాతల సహకారంతో రావణ సుర ప్రతిమను ఏర్పాటు చేసి రాత్రి 7గంటల నుంచి ఉత్సవాలు నిర్వమించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ సీఐ అబ్బయ్య పాల్గొని మాట్లాడుతూ మన తెలంగాణ సాంప్రదాయం అంతరించిపోకుండా యూత్ ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. మన బంధుత్వాలు పెంచడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతోగానో ఉపయోగపడతాయని అన్నారు. అనంతరం దాతలకు సన్మాన కార్యక్రమాలు చిన్నపిల్లల భరత నాట్యాలు, దాండియా, కోలాటలు, కుమార్ డ్యాన్స్ బృందంతో సినిమా డ్యాన్సులు పాటలతో ప్రజలను ఉత్సాహపరించారు. రాత్రి 10గంటలకు రావణాసుర ప్రతిమను దహనం చేశారు. పాపిశెట్టి దిలీప్, గొల్లపెల్లి శ్రీకాంత్, చందు, ప్రవీణ్, సన్నీ, రాహుల్, శ్రీకాంత్, కాలనీవాసులు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

## విజయాలకు ప్రతీక విజయదశమి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా సాయుధ దళ కార్యాలయంలో విజయదశమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా శక్తికి రూపమైనటువంటి ఆయుధాలకు ఆయుధ కర్మాగారంలో జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి, పోలీసు వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీసులకు, ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి ఉత్సవం అభివర్ణించారు. శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందని అలాంటి విజయాలను చేకూర్చే విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖలో ప్రతి స్థాయిలోని అధికారి ప్రజా రక్షణలో ముందుంటూ మన్ననలు అందుకుంటూ పోలీస్ శాఖ గౌరవం మరింత పెరిగేలా పని చేయాలన్నారు. పండగను అందరూ ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, ముఖ్యంగా నవరాత్రులు పూజలందుకున్న దుర్గా మాత విగ్రహాల నిమజ్జనాన్ని కూడా ప్రశాంత వాతావరణలో నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, మహబూబాబాద్ డీఎస్పీ సత్యనారాయణ, తొర్రూరు డీఎస్పీ వెంకటేశ్వరా బాబు, డీఎస్పీ మోహన్, ఏఆర్ డీఎస్పీ విజయ్ ప్రతాప్, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్‌లో ఆయుధపూజ



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆయుధ పూజ, వాహనాల పూజ ఎస్సై తోట మహేందర్ రెడ్డి నిర్వహించారు. విజయదశమి సందర్భంగా దుర్గాదేవి అనుగ్రహంతో మండల ప్రజలకు, పోలీసులకు విజయం వరించాలని ఎస్ఐ తోట మహేందర్ రెడ్డి ఆకాంక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయమే దసరా అని అన్నారు. మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** దసరా పండుగ సందర్భంగా కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు ధూపం సంపత్ ఆధ్వర్యంలో రావణావధ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా వరంగల్ తూర్పు శాసనసభ్యుడు నన్నపనేని నరేందర్ విచ్చేసి మాట్లాడుతూ కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి రావణాసుర వధ ఏర్పాట్లలో అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేసినందుకు ఉత్సవ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా వరంగల్ నగర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ గత సంవత్సరం నుంచి చిన్నవడ్డెపల్లి చెరువు ప్రాంతంలో సద్దుల బతుకమ్మకు, దసరా ఉత్సవాలకు పది ఎకరాల స్థలాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అలాగే గత సంవత్సరం 46లక్షలతో అభివృద్ధి పనులు కూడా చేపట్టినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బండ ప్రకాష్ శాసనమండలి వైస్ చైర్మన్, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పార్లమెంటు సభ్యుడు పసునూరి దయాకర్, ఉత్సవ సమితి కన్వీనర్ మాజీ కార్పొరేటర్ భయ్యా స్వామి, బాంబుల కుమార్, 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణ లత భాస్కర్, 18వ డివిజన్ కార్పొరేటర్ వాస్కుల బాబు, 26వ డివిజన్ కార్పొరేటర్ బాలిన సురేష్, ఆర్టీఏ మెంబర్ గోరంటల మనోహర్, గుత్తికొండ నవీన్, ఓం ప్రకాష్ కొలారియా, సిలువేరు థామస్, గోరంటల రాజు, వేముల నాగరాజు, దుబ్బ శ్రీనివాస్, సిలువేరు శ్రీనివాస్, ఉత్సవ సమితి దాతలు, ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# చెడుపై మంచి సాధించిన విజయమే దసరా

## నగర మేయర్ గుండు సుధారాణి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** చెడుపై మంచి సాధించిన విజయాన్నే మనందరం విజయదశమి పండుగగా జరుపుకుంటున్నామని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. రంగశాయిపేటలోని మహంకాళి గుడి ఆవరణలో దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు గుండు పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన రావణవధ కార్యక్రమానికి గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ముఖ్యఅతిథిగా విచ్చేసి రావణ బొమ్మకు నిప్పంటించారు. అంతకుముందు దసరా ఉత్సవ సమితి ప్రతినిధులు శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మేళతాళాలతో మహంకాళి గుడి ఆవరణకు చేరుకున్న అనంతరం కరుణాకర్ బృందంచే ఆర్కెస్ట్రా ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. వివిధ రకాల మిరుమిట్లు కొలిపే బాణా సంచాలను ఉత్సవ సమితి ప్రతినిధులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గుండు సుధారాణి మాట్లాడుతూ ఆనాడు రావణుడి ఆగడాలను అరికట్టడానికి శ్రీరాముడు రావణుని సంహరించినాడని అప్పటి నుంచి ఈ రోజునే మనందరం దసరా పండుగగా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ మహంకాళి గుడి ఆవరణలో రావణవధ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన దసరా ఉత్సవ సమితి ప్రతినిధులందరినీ అభినందిస్తున్నానని, ముందు ముందు కూడా ప్రజలందరి సహకారంతో ఘనంగా నిర్వహించాలని కోరారు. ఇక్కడికి విచ్చేసిన ప్రజలందరికీ గుండు సుధారాణి విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ పాత్రికేయుడు శెంకేషి శంకర్ రావు మాట్లాడుతూ రావణవధ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున ఏర్పాటుచేసిన నిర్వాహకులకు అభినందనలు తెలియజేస్తూ, సంస్కృతి సంప్రదాయాలకు ప్రాధాన్యతనిచ్చి పండుగలన్నింటిని ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ 1983 సంవత్సరంలో ఈ ప్రాంతంలో కొంతమంది పెద్దలు ప్రారంభించిన ఈ రావణవధ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం నిర్వహించడం వలన విజయదశమి దసరా పండుగ రోజున ఈ ప్రాంతంలో ఒక మంచి పండుగ వాతావరణం ఏర్పడుతున్నదని అన్నారు. దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు గుండు పూర్ణచందర్ మాట్లాడుతూ పెద్దలు ప్రారంభించిన ఈ రావణవధ కార్యక్రమాన్ని 2002వ సంవత్సరం నుంచి గత 23 సంవత్సరాలుగా మా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి చేయూతనందించి ప్రోత్సహిస్తున్న స్థానిక పెద్దలకు, పురప్రములకు, అన్నివర్గాల ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, ముందు ముందు కూడా అందరి సహకారంతో ఈ రావణవధ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్ మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున నిర్వహించిన ఈ రావణవధ కార్యక్రమానికి సహకరించిన వారందరికీ, ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి విచ్చేసి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా మా ఉత్సవ సమితి తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దసరా ఉత్సవ సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుండు పూర్ణచందర్, దామెరకొండ కరుణాకర్, ప్రతినిధులు, ఉత్సవ సమితి నాయకులు ముత్తినేని రామమూర్తి, పరికిపండ్ల రాజేశ్వర్, కొక్కొండ భాస్కర్, మండల లక్ష్మయ్య, నాయిని అశోక్, డాక్టర్ పోతు దర్శనం, పలుపదాసు రాజశేఖర్, కోట శ్రీధర్ కుమార్, పాకాల మనోహర్, బక్కి వంశీ, ఆడెపు రఘు, గుండు నవీన్ కుమార్, కత్తెరపల్లి వేణు, ఎలుగు అశోక్, బజ్జూరి వీరేశం, పస్తం భిక్షపతి, వంగరి శ్రీనివాస్, దేవునూరి వెంకటేశ్వర్లు, అల్లం వీరస్వామి తదితరులతో పాటు ప్రజలంతా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





మంగళవారం 24, అక్టోబర్ 2023
www.warangalvoice.net

# బతుకమ్మ పోటీల విజేతలకు బహుమతులు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రంగశాయిపేటలోని కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో బతుకమ్మ పోటీలను ఘనంగా నిర్వహించారు. గత 28 సంవత్సరాల నుంచి కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో బెస్తం చెరువు దగ్గర సద్దుల బతుకమ్మ సందర్భంగా బతుకమ్మ అలంకరణ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి మండల నరసింహా రాములు సభా అధ్యక్షుడిగా వ్యవహరించగా ముఖ్యఅతిథిగా జడ్జి కంచ ప్రసాద్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు బతుకమ్మ పండుగను చాలా ఘనంగా జరుపుకుంటారన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆడపడుచులందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాకతీయ సేవా సమితి అధ్యక్షుడు మండల నరసింహా రాములు మాట్లాడుతూ మేము నిర్వహించే బతుకమ్మ, పాటల పోటీలలో వేలాది మంది మహిళలు పాల్గొన్నారని అన్నారు. మహిళలందరూ బతుకమ్మలను నెత్తిపై పెట్టుకొని చెరువు వద్దకు చేరుకొని అక్కడ బతుకమ్మలను గుంపులు గుంపులుగా పెట్టి బతుకమ్మ ఉయ్యాల పాటలు పాడుతూ దేవుళ్ల పేర్లు చెప్పుతూ పాటలు పాడుతూ కోలాహలంతో గడుపుతారు. బతుకమ్మలను సెలక్షన్ చేస్తూ న్యాయ నిర్ణేతల బృందం బతుకమ్మ దగ్గరికి వెళ్లి బతుకమ్మలను పరిశీలించి ఉత్తమ బతుకమ్మలను సెలక్షన్స్ చేశారు. అనంతరం గెలుపొందిన విజేతలకు కాకతీయ సేవాసమితి తరపున ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల జడ్జి కంచ ప్రసాద్, విశిష్ట అతిథులుగా ఎమ్మెల్యే సతీమణి నన్నపనేని వాణి, 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ హాజరై బహుమతులను విజేతలకు అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా జక్కం దామోదర్, ఏలుగు రవికుమార్, కోల రాము, దున్నాల శ్రీనివాసరావు, ఆరెల్లి శ్రీనివాస్, ఎం.వెంకటేష్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ సేవా సమితి అధ్యక్షుడు మండల నరసింహారాములు, కొండ్రెడ్డి నవీన్ రెడ్డి, కొంతం మోహన్, బక్కి రవి, కర్నె రవీందర్, గుండు చందర్, కత్తెరపెల్లి వేణు, కొట్టే వినయ్, బొల్లెపల్లి రాజు, కెడల చంద్రశేఖర్, శశాంక్, పోకల ఈశ్వర్, కొండోజు నాగరాజు చారి, దామర కొండ కరుణాకర్, బొమ్మెర కుమారస్వామి, రేబ్బ రమేష్, మునుకుంట్ల యాకయ్య, మామునూరు సీఐ క్రాంతి కుమార్, పోలీస్ సిబ్బంది, ఫైర్ సిబ్బంది వేలాది మంది మహిళలు తదితరులు పాల్గొన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలు, రోడ్డు మరమ్మతులు, చెరువు ప్రాంగణమంతా సిబ్బందితో క్లీన్ చేశారు.

# బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు



**వరంగల్ వాయిస్, ఖానాపురం :** అయోధ్య నగర్ గ్రామ కాంగ్రెస్, భాజపాలకు చెందిన 50కుటుంబాలు మంగళవారం నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరిని ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామి నాయక్ పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, నియోజకవర్గ యూత్ కన్వీనర్ గోగుల రాణాప్రతాపరెడ్డి, క్లస్టర్ ఇంచార్జి గుడిపూడి నాగేశ్వర రావు, అయోధ్య నగర్ సర్పంచ్ జర్పుల అశోక్, ఉప సర్పంచ్, గ్రామ పార్టీ అధ్యక్షులు కూస లింగమూర్తి , గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి గోనె రాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# టైల్స్ పరిశ్రమను ప్రారంభించిన ఎమ్మెల్యే రెడ్యానాయక్



**వరంగల్ వాయిస్, కురవి :** మండలంలోని అయ్యగారిపల్లిలో వీరభద్రస్వామి పార్కింగ్ టైల్స్ పరిశ్రమను డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ప్రారంభించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, మాజీ మానుకోట ఏఎంసీ చైర్మన్ బజ్జూరి ఉమ, బీఆర్ఎస్ నాయకులు బజ్జూరి వెంకట్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి తదితరులు ఉన్నారు.



# చంద్రబాబును హింసించడం సరికాదు

## డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్



**వరంగల్ వాయిస్, మరిపెడ :** పద్నాలుగేళ్లు ముఖ్యమంత్రిగా, పదిహేండ్లు ప్రతిపక్షనేతగా ఆంధ్ర ప్రదేశ్ కు సేవలందించిన టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడిని అరెస్టు చేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం జగన్ సర్కారుకు తగదని డోర్నకల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ హితవు పలికారు. మాజీ ముఖ్యమంత్రి, 74ఏళ్ల చంద్రబాబును ఇబ్బందులకు గురి చేయడంపై ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఇది సరైన చర్య కాదన్నారు. చంద్రబాబు ఏ తప్పు చేయకపోయినా అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టింది జగన్ ప్రభుత్వమని దుయ్యబట్టారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను వైసీపీ ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురిచేయాలని చూస్తోందన్నారు.అంతేకాక తమ పార్టీ శ్రేణులను అనగదొక్కాలనీ చూస్తోందని, ఈ అణచివేత ధోరణితో తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరింత రెచ్చిపోతున్నారని, అది జగన్ కే ప్రమాదమన్నారు. ఏదేమైనా ప్రజారంజకంగా పాలన కొనసాగాల్సిన సమయంలో సీఎం జగన్మోహన్ రెడ్డి తీసుకునే నిర్ణయాలు ఆంధ్రప్రదేశ్ కు శాపంగా మారడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# డొల్లతనంగా కాళేశ్వరం ప్రాజెక్టు



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా చెప్పుకుంటున్న కాళేశ్వరం ప్రాజెక్టు భారీగా అవినీతి జరిగిందని ప్రాజెక్టు డొల్లతనమే చెబుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ ఆరోపించారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ హయాంలో కట్టిన శ్రీరాంసాగర్, పోచంపాడు, ఎస్ఆర్ఎస్పీ ఇప్పటివరకు చెక్కుచెదరలేవన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఆనాడు ఇందిరా గాంధీ అనేక సంక్షేమాలు పథకాలు తీసుకొచ్చి చేయూతనిచ్చారన్నారు. ఈ ప్రభుత్వంలో ఎక్కడ చూసిన అవినీతి, అక్రమాలే కనిపిసున్నాయని మండిపడ్డారు. రేపు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బడుగు బలహీన వర్గాలకు ఏదైతే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల అమలు చేసి లబ్ధిదారులకు అందిస్తామన్నారు. పేదలకు విద్య, వైద్యం రేవంత్ రెడ్డి సారథ్యంలో అందించే విధంగా మండల కాంగ్రెస్ పార్టీ తరపున కృషి చేస్తామన్నారు.

# సినిమా థియేటర్ ప్రారంభోత్సవం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని స్థానిక అశ్విని సినిమా థియేటర్ ను మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, నీటిపారుదల శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పునః ప్రారంభించారు. అనంతరం జయం మనదే సినిమాను మంత్రి కొద్దిసేపు వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ సినిమాను థియేటర్ లలో చూస్తే వచ్చే ఆనందమే వేరన్నారు. మనిషి నిత్యజీవితంలో కొంత ఆనందం కోసం సినిమా చూడడం తప్పనిసరి అని తెలుపుతూ జనం సినిమాలను థియేటర్ లలోనే చూస్తేనే ఆనందంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగలపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, కో-ఆప్షన్ మెంబర్ మహమ్మద్ జలీల్, రామకృష్ణ థియేటర్ ప్రొప్రైటర్ మోహన్ రెడ్డి, మేనేజర్ షేక్ చాంద్ పాషా, అశ్విన్ థియేటర్ ప్రొప్రైటర్స్ పాండురంగ, రఘువీర్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముగిసిన శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవం

## కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు

**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని శ్రీకుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీదేవీశరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా ఈనెల 15 నుంచి 24 మంగళవారం వరకు శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలను అంగరంగ



వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో శైవాగమోక్తంగా బ్రహ్మశ్రీ కోమాళ్లపల్లి సంపత్ కుమార్ శర్మ ఆచార్యత్వమున వేదమంత్రాలతో అమ్మవారి ముగింపు కార్యక్రమాలు నిర్వహించి పరకాల పురవీధులలో అమ్మవారిని పల్లకిలో సమస్త భక్తుల సమక్షంలో పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పసుపు కుంకుమ నీళ్లతో సుగంధద్రవ్యాలతో త్రిశూల స్నానం గావించారు. తీర్థ ప్రసాద వితరణ అనంతరం భక్తజనులకు త్రిశూల స్నానం



అవకాశమును కల్పించడం జరిగింది. శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సహకరించి ముగింపు కార్యక్రమాలలో పాల్గొన్న భక్తజనులందరికీ ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, ధర్మకర్తల మండలి, ఆలయ వంశానుగత అర్చకులు కోమాళ్ళపల్లి నాగభూషణ శర్మ, ఆలయ కార్యనిర్వాహణాధికారి వెంకటయ్య, భక్తులు పాల్గొన్నారు.

# గోల్డెన్ ఛాన్స్ కొట్టేసిన శుభశ్రీ



బిగ్ బాస్ తెలుగు 7 సీజన్7 నుంచి ఈమధ్యనే ఇంటి నుండి బయటకి పంపించేసి నటి శుభశ్రీ రాయగురు . ఈమె ఇంటి నుంచి బయ టకి వచ్చేస్తుంది అని ఎవరూ అనుకోలేదు, కానీ అనూహ్యంగా వచ్చేసింది. అయితే ఏమి, అంతా ఆమె మంచికే జరిగినట్టుగా వుంది. బయటకి వచ్చిన ఆమె మంచి గోల్డెన్ ఛాన్స్ కొట్టేసింది అనే చెప్పాలి. నాగార్జున ఈ షోకి వ్యాఖ్యాతగా వున్నారు. శుభశ్రీ సినిమా ఛాన్స్ వచ్చింది, ఇంతకీ అది ఎవరి పక్కన అంటే, సాక్షాత్తూ పవన్ కళ్యాణ్ పక్కన అదీ 'ఓజి' సినిమాలో చేస్తోంది. ఇది ఆమె సాంఘీక మాధ్యమం ద్వారా ప్రకటించింది. 'ఓజి' దర్శకుడు సుజీత్‌తో ఒక ఫోటో పెట్టి, 'ఓజి' పోస్టర్ కూడా షేర్ చేసి, తాను పవన్ కళ్యాణ్ పక్కన చేస్తోంది అని చెప్పింది. ఆమె పవన్ కళ్యాణ్ అభిమాని అని చెప్పింది, అలాంటిది అతని పక్కన నటించే అవకాశం రావటం అదృష్టంగా భావిస్తున్నాను అని చెప్పుకొచ్చింది. అలాగే ఆ సినిమా ఛాయాగ్రహణం అందిస్తున్న రవి కే చంద్రన్‌తో కూడా ఒక ఫోటో షేర్ చేసింది. ఒరిస్సా కి చెందిన ఈమె బిగ్ బాస్ 7 తెలుగు సీజన్ లో ఇంట్లోకి వెళ్లడం, తెలుగు ప్రజలందరికీ పరిచయం అవటం జరిగింది. బిగ్ బాస్ ఇంట్లో ఆటలు కూడా బాగానే ఆడింది, కానీ హౌస్ లోంచి బయటకి వచ్చేసింది. ఇప్పుడు ఈ సినిమా చేస్తోంది.

# రేటు చూస్తే షాకవ్వాల్సిందే...!



ఊర్వశి రౌతేలా ఇప్పుడు టాలీవుడ్ లో స్పెషల్ సాంగ్స్ చేసే నటిగా బాగా పేరు తెచ్చుకుంది. 'వాల్తేరు వీరయ్య'లో చిరంజీవి పక్కన 'బాస్ పార్టీ' డాన్సులు చేస్తూ అలరించింది. అలాగే యువ కథానాయకుడు అఖిల్ అక్కినేనితో 'ఏజెంట్' చంణవనిబ సినిమాలో కూడా ఒక స్పెష ల్ సాంగ్ లో నటించింది. ఆ తరువాత 'బ్రో' సినిమాలో పవన్ కళ్యాణ్ పక్కన, 'స్కంద' చూఎజీనిటజీ సినిమాలో రామ్ పోతినేనితో డాన్సులు చేసి ఊర్వశి తాను ఇలాంటి సాంగ్స్ కి స్పెషలిస్ట్ అనిపించుకుంది. ఊర్వశి ఈమధ్య వార్తల్లో కూడా వుంది. అహమ్మదాబాదులో జరిగిన ఇండియా, పాకిస్తాన్ క్రికెట్ జట్ల మధ్య జరిగిన వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్ లో ఎంతో విలువైన, ఖరీదైన తన బంగారు ఫోనును పోగొట్టుకుంది. అదెవరికో దొరికింది కానీ ఇంకా అది ఊర్వశి చేతికి వచ్చిందో లేదో తెలియదు. బాలీవుడ్ సుందరి ఈ వార్తని ఆమె సాంఘీక మాధ్యమంలో పెట్టడం తరువాయి, అది వెంటనే వైరల్ అయిన సంగతి కూడా తెలిసిందే. ఇదిలా ఉండగా, ఊర్వశి రౌతేలా ఏది చేసిన అది వైరల్ అవుతూ ఉంటుంది. ఆమె ఒక అవుట్ ఫిట్ వేసుకున్నా, అది ఎక్కడ కొనింది, ఎవరు డిజైన్ చేశారు, దాని విలువ ఎంత ఇలాంటి వార్తలతో వైరల్ అవుతూ ఉంటుంది. అలాగే తన అవుట్ ఫిట్స్ తో ఫ్యాషన్ ప్రపంచాన్ని కూడా ఆశ్చర్యపరుస్తూ ఉంటుంది. ఈ దసరా నవరాత్రి పండగ సందర్భంగా ఆమె భారతీయ సంస్కృతి మరియు సంప్రదాయానికి నిజమైన స్వరూపమైన చోళీ ఘఘ్రా రూపాన్ని అలంకరించింది. అన్మూ క్రియేషన్‌చే డిజైన్ చెయ్యబడిన ఆ అవుట్ ఫిట్, అలాగే ఆమె ధరించే ఆభరణాలు ఊర్వశి కి మరింత అందాన్ని ఇచ్చాయి. ఇంతకీ ఆమె వేసుకునే ఆ డ్రెస్ ఖరీదు ఎంతో తెలుసా, రూ. 5 లక్షలు, అవును అక్షరాలా అయిదు లక్షల రూపాయలు.

# మూడు రోజుల్లో రూ. 30 కోట్లు

దసరా రిలీజ్‌లలో బీభత్సమైన హైప్‌తో రిలీజైన సినిమా లియో. రిలీజ్‌కు ముందు నుంచి ఈ సినిమాపై ఓ రేంజ్‌లో హైప్ వచ్చింది. మరీ ముఖ్యంగా ఈ సినిమా ఒఅజలో భాగంగా తెరకెక్కిందా లేదా అన్న క్యూరియాసిటీతోనే సగం జనాలు థియేటర్‌లకు వెళ్లారు. ఇక నిన్న భారీ అంచనాల మధ్య రిలీజైన లియో సినిమా అందరి అంచనాలను అందుకోవడంలో తడబడింది. ఖైదీ, విక్రమ్ సినిమాల రేంజ్‌లో ఉంటుందన్న ఆశతో థియేటర్‌లకు వెళ్లిన ప్రేక్షకులను లియో ఫుల్‌గా సాటీస్‌ఫై చేయలేకపోయింది. అయితే యాక్షన్ సీన్లు మాత్రం హై స్టాండర్డ్స్‌లో ఉన్నాయని, లోకేష్ మార్క్ కొన్ని చోట్ల మాత్రం మిస్సయిందని పలువురు చెబుతున్నారు. అయితే టాక్ ఎలా ఉన్న కలెక్షన్ ప్రవాహం మాత్రం ఆగడం లేదు. తొలిరోజుతో పోల్చితే కాస్త తగ్గాయి కానీ.. పర్వాలేదనిపించే కలెక్షన్‌లే వస్తున్నాయి. ఇక తెలుగులోనూ ఈ సినిమా జోరు మాములుగా లేదు. మూడు రోజుల్లోనే రూ.30 కోట్లు కొల్లగొట్టింది. పోటీగా భగవంత్ కేసరి, టైగర్ నాగేశ్వరరావు సినిమాలున్నా ఈ రేంజ్‌లో లియో కలెక్షన్‌లు సాధిస్తుందంటే విశేషం అనే చెప్పాలి. ఇక వరల్డ్ వైడ్‌గా ఇప్పటివరకు లియో సినిమా రూ.300 కోట్ల గ్రాస్‌ను కలెక్ట్ చేసింది. ఈ సినిమా జోరు చూస్తుంటే మరో రెండు, మూడు రోజుల్లో బ్రేక్ ఈవెన్ కంప్లీట్ చేసుకుని లాభాల పట్టనున్నట్లు కనిపిస్తుంది. అయితే ఈ సినిమాకొచ్చిన డివైడ్ టాక్ కలెక్షన్‌ల మీద ఏమైనా ప్రభావం చూపుతుందో చూడాలి మరి. త్రిష హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ స్వరాలు సమకూర్చాడు.



# బాలయ్య సినిమా కాబట్టే..





నందమూరి బాలకృష్ణ హీరోగా అనిల్ రావిపూడి తెరకెక్కించిన 'భగవంత్ కేసరి' దసరా సీజన్లో హిట్ సినిమాగా నిలిచింది. బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. ఈ చిత్రంలో ఓ స్కూల్ వేదికపై బాలకృష్ణ చెప్పిన 'గుడ్ టచ్ .. బ్యాడ్ టచ్ సన్నివేశం ప్రేక్షకుల్ని, తల్లిబిడ్డల్ని విపరీతంగా ఆకట్టుకుంది. నెట్టింట కూడా ఈ టాపిక్ మీదే ఎక్కువ చర్చ జరుగుతోంది. "సినిమాలో గుడ్ టచ్.. బ్యాడ్ టచ్ డైలాగు ప్రేక్షకులను భావోద్వేగానికి గురి చేసింది. ఆ సన్నివేశం గురించి చిత్రబృందంపై నెటిజన్లు ప్రశంసలు కురిపించారు. తాజాగా దర్శకుడు, నటుడు రాహుల్ రవీంద్రన్ ఈ డైలాగ్‌పై తన అభిప్రాయాన్ని తెలియజేస్తూ ట్విట్టర్‌లో పోస్ట్ పెట్టారు. దానికి హాట్ బ్యూటీ అనసూయ కూడా రిప్లై ఇచ్చి దర్శకుడు అనిల్ రావిపూడిని ట్యాగ్ చేసింది. "భగవంత్ కేసరి'లో అద్భుతమైన డైలాగ్‌లతో ప్రజల్లో చైతన్యం కలిగించారు. ఇది బాలకృష్ణ చిత్రం కాబట్టి వారం రోజుల్లోనే ఆ సందేశం ప్రజల్లోకి వెళ్లింది. ఇతర మీడియాల ద్వారా అయితే 10 ఏళ్లు పట్టేది. ఆడ బిడ్డల్ని సింహాల్లాగా తీర్చిదిద్దంది" అని రాహుల్ రవీంద్రన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ ప్రచారంలో వారే కీలకం







**ఊరూవాడా చుట్టేస్తూ జోరుగా ప్రచారం**

**విపక్షాల విమర్శలకు పదునైన ప్రతివిమర్శలు**

**ప్రచారంలో దూసుకుపోతున్న కేటీఆర్, హరీష్, కవిత**

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతోంది. పార్టీలో స్టార్ కాంపెయినర్లుగా ఉన్న కేటీఆర్, హరీష్ రావు, కవితలు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ ముగ్గురే ఎన్నికల బాధ్యతల్ని పూర్తి స్థాయిలో తీసుకుని ముందుకు సాగుతున్నారు. ఎదుటిపక్షం చేసే విమర్శలను తిప్పికొడుతూ, ప్రజల్లో పథకాలను ప్రచారంలోకి తీసుకుని వెళుతున్నారు. ప్రధానంగా కరెంట్ కష్టాలు, మంచినీటి వెతలనుంచి ఎలా బయటపడ్డామో చెబుతున్నారు. ప్రతీరోజు అత్యధిక సమయం పార్టీ ప్రచారం కోసం కేటాయిస్తున్నారు. అన్ని నియోజకవర్గాలు చుట్టివచ్చేలా ప్రణాళిక రూపొందించుకున్నారు. మరోవైపు ఇప్పటికే పలు జిల్లాల్లో పర్యటించి ప్రచారం నిర్వహించిన సీఎం కేసీఆర్ తెలంగాణ వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ప్రచార సభల్లో పాల్గొనడం, అసంతృప్తి ఉన్న నేతల్ని బుజ్జగించడం, పార్టీలో చేరికల్ని ప్రోత్సహించడంతో పాటు..పార్టీ పరంగా ఇతర పార్టీల నేతలకు చురుకుగా కౌంటర్లు ఇస్తున్నారు. కేసీఆర్
పూర్తి స్థాయిలో బ్యాక్ గ్రౌండ్ వర్క్‌కే ప్రాధాన్యం ఇస్తున్నారు. నియోజకవర్గాల్లో బహిరంగసభలకు ప్లాన్ చేస్తున్నారు. ఇక ఏరోజూ విడిచిపెట్టకుండా మొత్తం కేటీఆర్, హరీష్ రావు, కవితలే విస్తృతంగా పర్యటిస్తున్నారు. అభ్యర్థుల్ని ప్రకటించిన తర్వాత తెలంగాణ సీఎం కేసీఆర్ దాదాపుగా నెల రోజుల పాటు బయటకు రాలేదు. కొద్ది రోజులు వైరల్ ఫీవర్ .. ఆ తర్వాత చెస్ట్ ఇన్ ఫెక్షన్ వల్ల రాలేదని కేటీఆర్ విరీడియాకు చెప్పారు. అయితే ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత ఒక్క సారిగా యాక్టివ్ అయ్యారు. అభ్యర్థులకు బీఫామ్స్ ఇవ్వడంతో పాటు.. వరుసగా నాలుగురోజుల బాటు రోజుకు రెండు చొప్పున బహిరంగసభల్లో పాల్గొన్నారు. మళ్లీ దసరా పండుగ తర్వాత ప్రచారం ప్రారంభిస్తారని సమాచారం ఇచ్చారు. రోజుకు రెండు, మూడు సభల్లో ప్రసంగిస్తారు. అయితే కేసీఆర్ ప్రచారం కన్నా ఎక్కువగా తెర వెనుక పనులు చక్కబెట్టాడనికే ప్రాధాన్యం ఇస్తున్నారు. పార్టీ నేతలు గీత దాటకుండా చూసుకుంటున్నారు. అవసరమైన వారితో మాట్లాడుతున్నారు. పార్టీ వ్యవహారాలకు సంబంధించి కేసీఆర్ ముఖ్యమైన అంశాలను మాత్రమే పట్టించుకుంటున్నారు. క్షేత్ర స్థాయిలో పార్టీ కార్యకర్తల్ని యాక్టివ్ చేసి.. గ్రామ స్థాయికి ప్రచారం వెళ్లేలా చేసే బాధ్యతను కేటీఆర్,హరీష్ రావు, కవితలకు అప్పగించారు. ప్రత్యేకంగా వారికి కొన్ని ప్రాంతాలను కూడా కేటాయించినట్లుగా బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. షెడ్యూల్ రాక ముందు నుంచే వీరు తెలంగాణ వ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తున్నారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రచార కార్యక్రమాలు, చేరికలను సమన్వయపరుస్తున్నారు. పార్టీలో ఉండే అంతర్గత అసంతృప్తులను కూడా బుజ్జగిస్తున్నారు.
మరోవైపు జాతీయ నేతలు తెలంగాణలో ప్రచారానికి వస్తున్నారు. వారు చేసే విమర్శలను తిప్పికొడు తున్నారు. ఓ వైపు ప్రధాని మోదీ, అమిత్ షాలతో పాటు బీజేపీ ముఖ్య నేతలు.. మరో వైపు కాంగ్రెస్ పార్టీ నుంచి రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ప్రచారానికి వస్తున్నారు. వారు కేసీఆర్ ను టార్గెట్ చేసుకుని విమర్శలు గుప్పిస్తున్నారు. కేసీఆర్ వారి విమర్శలపై స్పందించడం లేదు. బహిరంగసభల్లో కూడా కాంగ్రెస్ పార్టీని నమ్మవద్దని మాత్రమే అంటున్నారు కానీ రాహుల్ లేదా మోదీ తనపై చేస్తున్న విమర్శలకు కౌంటర్ ఇవ్వలేదు. అలాంటి బాధ్యతల్ని కేటీఆర్, కవిత,హరీష్ రావులు తీసుకున్నారు. మోదీ కి కూడా కేటీఆర్ ఘాటు కౌంటర్లు ఇచ్చారు. రాహుల్, ప్రియాంకా గాంధీల విమర్శలకూ . గట్టి సమాధానాలు ఇచ్చారు. జాతీయ నేతల విమర్శలకు..జాతీయ స్థాయిలో ప్రచారం ఇచ్చేలా రివర్స్ కౌంటర్ ఇవ్వడంలో ఈ ముగ్గురూ ముందు వరుసలో ఉంటూ వస్తున్నారు. కేసీఆర్ బహిరగంగా ప్రచార సభలకు మాత్రమే పరిమితం అవుతున్నారు.



# అర్ధరాత్రి చెక్ పోస్ట్ తనిఖీ

**సిబ్బందికి దిశానిర్ధేశం చేసిన సీపీ**

**వరంగల్ వాయిస్, క్రైం :** రాష్ట్ర శాసన సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ వరంగల్ కమిషనరేట్ పరిధిలోని పోలీసుల తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు సీపీ అంబర్ కిషోర్ ఝా సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా సోమవారం అర్ధ రాత్రి జనగాం జిల్లా పెంబర్తి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్ర బలగాలు, స్థానిక పోలీస్ సిబ్బంది సంయుక్త ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ తీరును పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా చెక్ పోస్ట్ సిబ్బంది నిర్వర్తించాల్సిన విధులపై పలు సూచనలు చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ జనగాం రైల్వే స్టేషన్ లో పోలీసులు నిర్వహిస్తున్న తనిఖీలను పర్యవేక్షించారు.

## కమిషనరేట్ కార్యాలయంలో ఆయుధ పూజ..

దసరా పండుగను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హజరై ఆయుధాలతో పాటు, ఎంటీ విభాగంలోని వాహనాలకు పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శమీ పూజ నిర్వహించడంతోపాటు పోలీస్ అధికారులు, సిబ్బందికి శమీ పత్రాలు, మిఠాయిలను అందజేసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుకూ చెడుపై మంచి విజయం సాధించిన దానికి గుర్తుగా విజయ దశమి పండుగను నిర్వహించుకుంటున్నామన్నారు. సమాజంలో చెడును పారద్రోలేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తుండాలన్నారు. ప్రతి ఒక్కరు తాము తలపెట్టిన పనులను విజయవంతంగా పూర్తి కావాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమములో డీసీపీలు రవీందర్, అబ్దుల్ బారి, అదనపు డీసీపీలు సంజీవ్, సురేష్ కుమార్, ఏసీపీలు నాగయ్య, అనంతయ్య, జితేందర్ రెడ్డి, మధుసూధన్, కృష్ణ, రమేష్ కుమార్, ఆర్.ఐలు శ్రీనివాస్, శ్రీధర్, పర్జున్ రాజు, చంద్రశేఖర్, ఉదయబాస్కర్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శోభన్ తోపాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్లొన్నారు.

# ప్రదీప్ రావుకు కాంగ్రెస్ గాలం?

**కొనసాగుతున్న చర్చలు**

**ఇప్పటికే టికెట్ కేటాయించిన బీజేపీ**



**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** తూర్పులో రాజకీయ పరిణామాలు రోజు రోజుకూ మారుతున్నాయి. ఏం జరుగుతుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. బీఆర్ ఎస్ కు రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీలో చేరిన ఎర్రబెల్లి ప్రదీప్ రావుకు ఆ పార్టీ నేతలు పెద్ద పీట వేసి ఇప్పటికే 'తూర్పు' టికెట్ కేటాయించారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ హవా కొనసాగుతున్నందు ఆ పార్టీ టికెట్ లభిస్తే తన గెలుపు నల్లేరుమీద నడకే అవుతుందని భావించిన ప్రదీప్ రావు కాంగ్రెస్ వైపు చూస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ మేరకు కాంగ్రెస్ పెద్దలతో ప్రదీప్ రావు టచ్ లో ఉంటూ అవకాశం కోసం ఎదురుచూస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ నుంచి టికెట్ ఖరారు కాగానే బీజేపీకి రాజీనామా చేసి హస్తం పార్టీలో చేరేందుకు పావులు కదుపుతున్నట్లు వినికిడి. అయితే 'తూర్పు' టికెట్ కోసం కాంగ్రెస్ పార్టీ పెద్దలే పిలుస్తున్నారా? లేక ప్రదీప్ రావే కావాలని కాంగ్రెస్ వైపు అడుగులు వేస్తున్నారా తెలియక కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. అయితే ప్రదీప్ రావు రెండు పడవలపై ప్రయాణించడం నచ్చని కార్యకర్తలు, నాయకులు తలలు పట్టుకుంటున్నారు. పార్టీకోసం పనిచేసే వారికి కాకుండా వలస వాదులకు టికెట్ కేటాయించడాన్ని జీర్ణించుకోలేని బీజేపీ నేతలు ఎన్నికల్లో ప్రదీప్ రావుకు సహకరించేది లేదంటూ బహిరంగంగా ప్రకటిస్తున్నారు.

# రాష్ట్రంలో పడిపోతున్న ఉష్ణోగ్రతలు



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** రాష్ట్రంలో గజగజ మొదల్కెంది. చలి వణికిస్తోంది. నాలుగైదు రోజుల క్రితం వరకు పగలు, రాత్రి సమయాల్లో ప్రజలు ఉక్కపోతతో అల్లాడిపోయారు. నైరుతి రుతుపవనాలు తిరుగుముఖం పట్టడంతో తెలంగాణ వైపు శీతల గాలులు వీస్తున్నాయి. దీంతో చాలా జిల్లాల్లో రాత్రిపూట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా దిగువకు చేరుకున్నాయి. ఈ క్రమంలో తెల్లవారుజామున పొగమంచు కమ్మేస్తోంది. హనుమకొండలో సాధారణం కన్నా 2.7 డిగ్రీలు తగ్గి కనిష్ఠ ఉష్ణోగ్రత 19.5 డిగ్రీలు నమోద్కెంది. ఆదిలాబాద్‌లో 1.8 డిగ్రీలు తగ్గి 17.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. రామగుండం, మెదక్, హనుమకొండలో పగటి ఉష్ణోగ్రతలు తగ్గాయి. ఖమ్మంలో మాత్రం సాధారణం కన్నా 3.3 డిగ్రీలు అధికంగా, గరిష్ఠ ఉష్ణోగ్రత 35.2 డిగ్రీలు నమోద్కెంది. హైదరాబాద్, భద్రాచలం, ఆదిలాబాద్‌లోనూ సాధారణం కన్నా కొంచెం ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com